W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



## ఖమ్మం

## భద్రాద్రి కొత్తగూడెం

11-08-2025



### నూతన గృహ ప్రవేశంలో వైరా ఎమ్మెల్యే

మండల కేంద్రంలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్, వైరా ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు, సీనియర్స్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింహారావు దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.



### అంగరంగ వైభవంగా బోనాల పండుగ

**అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు**

ఖమ్మంలో బోనాల పండుగ ఆదివారం వైభవంగా నిర్వహించారు . అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకొని 47వ డివిజన్ బోక్కలగడ్డ ప్రాంతం నుండి శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ పూజారి ఉప్పి సాయి ఆధ్వర్యంలో డప్పు వాయిద్యలతో , మేళా తాళాలతో , శివశక్తుల నృత్యాలతో ఊరేగింపుగా వచ్చి ముస్తాఫ్ నగర్‌లో ఉన్న ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు .



# భట్టి పట్టుతో.. మధిరకు మహార్దశ

**తరలివచ్చిన మంత్రులు ఉత్తమ్ , పొంగులేటి, కోమటిరెడ్డి, వాకాటి శ్రీహరి**

- ఐదుగురు మంత్రుల ధూంధాం
- రూ.600కోట్లతో 30వేల ఎకరాలకు సాగునీరు
- దశాబ్దాల సమస్యలు గట్టెక్కిస్తున్న డిప్యూటీ సీఎం

మధిర నియోజకవర్గానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మహార్దశ తీసుకువస్తున్నారు. వందలకోట్ల నిధులతో మధిరపై భట్టి తిరుగులేని ముద్ర వేస్తున్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని వంగవీడులో ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక అభివృద్ధి అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. రూ. 630.30 కోట్లతో 33 వేల ఎకరాలకు సాగునీరు అందించే జవహర్ ఎత్తిపోతల పథకంకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి శంకుస్థాపన చేశారు.

### పోతిరెడ్డిపాడు ఎత్తిపోతలను నిలిపివేయాలి

భట్టి విక్రమార్క మాట్లాడుతూ శ్రీశైలం ఎగువ భాగంలో రోజుకు 11 టీఎంసీల నీటిని తరలించే పోతిరెడ్డిపాడు ఎత్తిపోతలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలా నీటిని తరలించడం వల్ల నల్లగొండ, ఖమ్మం జిల్లాల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని, కేవలం 25 రోజుల్లో శ్రీశైలం ప్రాజెక్టు ఖాళీ అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జవహర్ ఎత్తిపోతల పథకం గురించి మాట్లాడుతూ, పదేళ్లపాటు ఈ పథకం కోసం పోరాడినా టీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు.





### పేదవర్గాలను ఉచిత వైద్యశిబిరం అభినందనీయం

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని**

ఏజెన్సీ గ్రామాలకు కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో కేర్ ఆస్పత్రుల యాజమాన్యం ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రజలకు, పేద వర్గాలకు వైద్యాన్ని అందించేందుకు ముందుకురా వడం అభినందనీయమని, ఆర్ధిక స్తోమత లేని ప్రతి ఒక్కరు వివిధ సంస్థలు ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్త గూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు.

# దేశభక్తి జ్వాలలు రగిలించాలి

## సింగరేణి గృహ సముదాయాల్లో వరుస చోరీలు



**సత్తుపల్లి, ఆగస్టు 10: మహా:** సత్తుపల్లి సింగరేణి కార్మికులు నివసించడానికి ఏర్పాటు చేసిన పి.వి నరసింహారావు గృహసమదాయాల్లో ఆరు నివాసాలలో శనివారం రాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు. 1)ఎం.సీ-6 బ్లాక్ 62వ గదికి చెందిన అఖిల్ (అండర్ మేనేజర్) నివాసంలో 1/2 కేజీ వెండి, 7000 రూపాయలు నగదు. 2) ఎం.సి- 6 బ్లాక్ 65వ గదికి చెందిన శీలం.రాజు (ఫోర్ మెన్) నివాసంలో 18 వేల రూపాయల నగదు. 3)ఎం.సి-4 బ్లాక్ 48వ గదికి చెందిన అశోక్ (ఫోర్ మెన్) నివాసంలో 4 తులాల బంగారం, 50 తులాల వెండి, 20 వేల రూపాయల నగదు. 4)ఎం.డి -20 బ్లాక్ 277 వ గదికి చెందిన ఎండి సాదిక్ (పంప్ ఆపరేటర్) నివాసంలో బంగారు బ్రాస్లెట్,3 తులాల పట్టీలు, 6 తులాల వెండి.5) ఎం.డి-20 బ్లాక్ 275 వ గదికి చెందిన కె.సుధాకర్ (జనరల్ మజ్దూర్) నివాసంలో 4 తులాల బంగారం, 20 తులాల వెండి, 30 వేల రూపాయల నగదు. 5)ఎం.డి-19 బ్లాక్ 258వ గదికి చెందిన నరసింహారావు (ఈ.పీ ఆపరేటర్) నివాసంలో 1 తులం బంగారం, 2తులాల వెండి దొంగతనం జరిగినట్టు బాధితులు తెలిపారు.తక్కువ సమయంలోనే వరుసగా మూడవ చోరీ కావడంతో సింగరేణి కార్మికులు భయాందోళనకు గురవుతున్నారు. బాధితుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న సత్తుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.శ్రీహరి తన సిబ్బందితో కలిసి సీసీ కెమెరా దృశ్యాలు, నేరగాళ్ళ వేళ్ళ ముద్రలు సేకరించి క్లూస్ టీం సకారంతో కేసు దర్యాప్తు ప్రారంభించారు.

## భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ తల్లికి బోనాలు





**జూలూరుపాడు, ఆగస్టు 10, (మహా):** మండల పరిధి అనంతారం గ్రామంలో ఆదివారం గ్రామస్తులంతా భక్తిశ్రద్ధలతోటి ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. డప్పుల దరువుల తోటి మహిళలు, పిల్లలు బోనం ఎత్తగా, పురుషులంతా కోళ్లు, యాటపోతులు, ఆటపాటలతో కోలాహాలంగా ఊరేగింపుగా అమ్మవారి గుడి కి చేరుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, అమ్మవారికి మొక్కులు సమర్పించారు. వర్షాలు సమయానుకూలంగా కురిసి పంటలు బాగా పండాలని, పాడి పశు సంపద వృద్ధి చెందాలని, గ్రామస్తులంతా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉద్యోగులు, మహిళలు, యువకులు, పిల్లలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గంగమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన

**కారేపల్లి, మహా:** సింగరేణి మండల పరిధిలోని లింగం బంజరలో ఆదివారం గంగమ్మ తల్లి గుడి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఆ గ్రామానికి చెందిన రేళ్ల సత్యనారాయణ ఆలయ నిర్మాణానికి స్థలాన్ని వితరణగా ఇచ్చారు.ప్రముఖ పురోహితుడు గోదావరి ఈశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో బంజర తుమ్మలకుంట ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న గంగమ్మ తల్లి గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకుముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ తల్లి గుడి చైర్మన్ పురం అంజయ్య, కమిటీ సభ్యులు బడుగుల శీను,పురం రామరాజు,బడుగుల చిన్న లింగయ్య,భాష్యం కృష్ణ,భాష్యం రామారావు,మొగిలిచర్ల రాంబాబు,యాదవ కుల సంఘం పెద్దలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





**అశ్వారావుపేట, ఆగస్టు 10, మహా:** అశ్వారావుపేట పట్టణంలోని శ్రీ సత్యసాయి కళ్యాణ మండపంలో అశ్వారావుపేట మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విభజన గాయాల స్మృతి దినం మరియు హర్ ఘర్ తిరంగా మండల స్థాయి కార్యశాల ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 14ను జాతీయ పార్టీ ఆదేశాల మేరకు విభజన గాయాల స్మృతి దినంగా పాటించాలన్నారు. దేశ విభజన సమయంలో వేలాది హిందువులు ప్రాణాలు కోల్పోయిన త్యాగాలను ప్రజలకు వివరించి, వారి త్యాగాలను స్మరించాలన్నారు. ఆపరేషన్ సింధూర్ ను గుర్తుచేస్తూ, జమ్మూ-కాశ్మీర్ పహాల్గాంలో పర్యాటకులపై దాడి చేసిన పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను, భారత సైన్యం ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసి వీర పరాక్రమాలను ప్రపంచానికి చాటిందని అన్నారు. ఈ విజయాలు ప్రజలకు తెలియజేసేలా తిరంగా ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. ఆగస్టు 15న ప్రతి ఇంటిపై, ప్రతి ప్రభుత్వ కార్యాలయంపై జాతీయ జెండా ఎగురవేయడానికి బిజెపి బూత్ స్థాయి, మండల స్థాయి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, ఆగస్టు 13న యువమోర్చా ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా బైక్ ర్యాలీలు నిర్వహించి, స్వాతంత్ర ఫలాలు, సైన్యం యొక్క శౌర్య గాథలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మెట్ట వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శులు రాయుడు ఆంజనేయులు, పమిడి లక్ష్మీనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎస్విటి కొండ, మండల ఉపాధ్యక్షులు నైనవరపు రాజేష్, మండల కార్యదర్శులు శీమకుర్తి తాతా శ్రీనివాసరావు, మేడవరపు కృష్ణ చైతన్య, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు రావిక్రింది కుమార్ రాజా, బుడిపుటి శ్రీను, శీమకుర్తి సుబ్బారావు, పెదమళ్ళ పుల్లారావు, వేముల శ్రీను, తానికొండ రాంబాబు, మహేష్, నడిపల్లి చందు, పాంద్రంకి కనకరాజు, మహిళా మోర్చా నాయకులు బాణాల సునీత, పచ్చినీల సుమలత, వారా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో నూతన ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం



**సత్తుపల్లి, మహా:** సత్తుపల్లి పట్టణంలోని హనుమాన్ నగర్ మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన నూతన కార్తికేయ ఫిల్లింగ్ స్టేషన్ను ఆదివారం ఎమ్మెల్యే రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ విజయ్ కుమార్ సంయుక్తంగా ప్రారంభించారు. ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన సందర్భంగా యజమానులు గుండు ఉమామహేశ్వరరావు, వనమా గాంధీ, పసుమర్తి శ్రీనివాసరావు, గుండు శశాంక్, గుమ్మా పుల్లారావుకు ఎమ్మెల్యే, నాయకులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఏ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సిపిఎం సీనియర్ కార్యకర్త పోతురాజు పుల్లయ్య మృతి





**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ కార్యకర్త పోతురాజు పుల్లయ్య(40) ఆదివారం మృతి చెందారు. గత మూడు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పోతురాజు పుల్లయ్య పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, దాసరి మల్లయ్య, మాజీ సర్పంచ్ బానోతు బన్సీలాల్ సందర్శించి మృతదేహంపై పార్టీ పతాకాన్ని ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర, భూస్వామ్యులకు నిర్బంధాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగిన ఈ ప్రాంతంలో అమరజీవుల బాటలో పోతురాజు కుటుంబం నడిచిందన్నారు. తండ్రి పోతురాజు కోటయ్య పార్టీ సభ్యుడుగా తదుపరి పుల్లయ్య పార్టీ సభ్యుడుగా, శాఖ కార్యదర్శిగా పార్టీ అభివృద్ధికి ప్రజా ప్రతినిధులకు గెలుపుకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. పార్టీ మండల నాయకులు వజ్జా రామారావు, శాఖ కార్యదర్శులు తేజావత్ చందర్, దాసరి సైదులు, నాయకులు పచ్చిపాల రమేష్, వెంకన్న, నరసయ్య, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, మూడు మోహన్. జాల సాంబ, మృతుడి సోదరులు సైదులు, నాగార్జున్ అంతిమయాత్రలో బంధు మిత్రులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదవర్గాలను ఉచిత వైద్యశిబిరం అభినందనీయం

## మారుమూలపల్లెలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువచేయాలి

- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- కెసిఓఏ క్లబ్బులో కేర్ ఆస్పత్రుల వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు 10(మహా):ఏజెన్సీ గ్రామాలకు కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో కేర్ ఆస్పత్రుల యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రజలకు, పేదవర్గాలకు వైద్యాన్ని అందించేందుకు ముందుకురావడం అభినందనీయమని, ఆర్థిక స్తోమత లేని ప్రతి ఒక్కరు వివిధ సంస్థలు ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. కేర్ ఆస్పత్రుల యాజమాన్యం వారు పట్టణంలోని కెసిఓఏ క్లబ్బులో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ వైద్యశాలల్లో సరైన వైద్యం అందక, ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించే స్తోమత లేక అనారోగ్యంతో తమ జీవితాలను గడుపుతున్నారని, కొందరు ప్రాణాలు వదులుతున్నారని, ఈ పరిస్థితిలో కార్పొరేట్, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు, వైద్యులు మానవీయకోణంలో పేదలకు వైద్యం అందించేందుకు ముందుకు రావాలన్నారు. వైద్యాన్ని వ్యాపారకోణంలో మలుచుకునే విధానానికి స్వస్తిపలకాలని సూచించారు. కేర్ ఆస్పత్రుల యాజమాన్యం ఆ దిశగా అడుగులువేయడం అభినందనీయమని, ఈసిజి, టూడీ ఏకో, జిఆర్బిఎస్, లిపిడ్ ప్రొఫైల్ తదితర విలువైన సేవలను ఉచితంగా అందించేందుకు ముందుకురావడాన్ని స్వాగతిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, శిభిరం కోఆర్డినేటర్ డాక్టర్ వి సూర్యప్రకాశరావు, స్థానిక వైద్యులు నాగరాజు, బిఎస్ఎన్ఎల్ రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల 42 శాతం రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్లో చేర్చాలి




నేలకొండపల్లి, ఆగస్టు 10 మహా: కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుని 9వ షెడ్యూల్ లో చేర్చి తక్షణమే అమలు చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, బీహార్ రాష్ట్రంలో ముస్లిం ఓటర్ల తొలగింపునకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన, ధర్నా చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో కె.వి రామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడం ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. ముస్లింలను బీసీ జాబితాలో చేర్చారని బిజెపి తొండి మాటలు మాట్లాడుతున్నదని విమర్శించారు. దూదేకుల సాయిబులు, అత్తరు సాయిబులు, గంటల పకీర్లు, ఇతర సంచార జాతులు అనేకమంది పూర్వం నుండే బీసీలుగా ఉన్నారనే విషయం బిజెపికి తెలియంది కాదన్నారు. ముస్లింల పేరు చెప్పి బీసీలను అనగదొక్కాలనే దురుద్దేశంతోనే 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధం చేయడం, రిజర్వేషన్ల అమలుపట్ల బీజేపీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. బీహార్లో కేంద్ర ఎన్నికల సంఘం సర్ పేరిట లక్షలాదిమంది ఓటర్లను జాబితా నుండి తొలగించటం అప్రజాస్వామికమని విమర్శించారు. తక్షణమే తొలగించిన ఓటర్లను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ కుమ్మక్కయి బిజెపి మిత్రపక్షాలకి వ్యతిరేకంగా జనం ఓటు వేస్తారనే అనుమానంతో ఓటర్ల తొలగింపు ప్రక్రియ చేపట్టిందని, ఇది ముమ్మాటికి రాజ్యాంగ విరుద్ధమైన చర్య అన్నారు. ఎన్నికల సంఘం బర్త్ సర్టిఫికెట్ ఆధారంగా ఓటర్ల నమోదు ప్రక్రియ చేపట్టారని నేడు ప్రతి ఒక్కరికి బర్త్ సర్టిఫికెట్లు అందుబాటులో లేని కారణంగా ఆధార్ వంటి ఇతర గుర్తింపు ధృవీకరణ పత్రాలు తీసుకెళ్లినా అనుమతించకుండా కావాలనే కుట్రపూరితంగా లక్షలాది ఓటర్లను జాబితా నుండి తొలగించటం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, రచ్చ నరసింహారావు, బెల్లం లక్ష్మి, బలుసు ప్రమీల, పెదపాక మల్లేశ్వరరావు, కాల్వ కోటేశ్వరరావు, గడిపూడి స్వామి, షేక్ మైమద్, బదేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లికి బోనాలు



కారేపల్లి, మహా: కారేపల్లి మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో ఆదివారం గ్రామస్తులు ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించు కున్నారు. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముందుగా బొడ్రాయి (నా బీశిల) వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ప్రదర్శనగా ముత్యాలమ్మ తల్లి ఆలయ వద్దకు చేరుకొని ముత్యాలమ్మ తల్లి కి బోనాలు తో నైవేద్యం సమర్పించారు. అనంతరం అమ్మవారికి మొక్కిన మొక్కులను చెల్లిస్తూ మేకపోతులు, కోళ్లు కోసి తమ భక్తిని చాటుకున్నారు. గ్రామ పెద్దలు, తోపాటు మరి కొంత మంది గ్రామస్తులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కందాళ పర్యటన



నేలకొండపల్లి, ఆగస్టు 10 మహా: పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్రెడ్డి మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం పర్యటిం చారు. ముజ్జుగూడెం, నేలకొండపల్లి తదితర గ్రామాలలో పర్యటించారు. ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. అనంతరం కార్యకర్తలతో ప్రత్యేకంగా మాట్లాడారు... ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య. సొసైటీ చైర్మన్ లు నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్, నాయకులు మరికంటి రేణుబాబు, షేక్ హుస్సేన్, కమదన ప్రవీణ్, యలమంద, మాదాసు ఆదాం. సిద్దయ్య కుక్కల సామేల్, అనగాని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



నేలకొండపల్లి, ఆగస్టు 10 మహా: సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 32వ నెల నెలా ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 102మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. శరత్ మాక్సివిజన్ ఖమ్మం వారిచే 26 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. బీపీ షుగర్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఈ సందర్భంగా ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరానికి ప్రతి నెల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు.

## ఆగస్టు 15సందర్భంగా హర్ ఘర్ తిరంగా యాత్ర

టేకులపల్లి - మహా: టేకులపల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ మండలం అధ్యక్షులు తేజావత్ శంభూ నాయక్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా (ప్రతి ఇంటి పై త్రివర్ణ పతాకం ) తిరంగా యాత్ర మండలం స్థాయి కార్యశాల కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. మండలం స్థాయి కార్యశాల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి భూక్య శ్రీను నాయక్ పాల్గొని 15 ఆగస్టు నాటికి ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలనీ ఈ బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తలు, భూత్ అధ్యక్షులు సినియర్ నాయకులు,సర్పంచ్,యం పి టి సి, జడ్ పి టి సి ఆశావహులు తీసుకోవాలని సూచించారు ప్రధాన మంత్రి మోడి చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ, ప్రతి ఒక్క పౌరుడు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా పిలిపునివ్వాలని కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు.

## పీఎస్ఆర్ ట్రస్ట్ నుంచి భరోసా అందజేత



**కూసుమంచి, ఆగస్టు 10, మహా:** కూసుమంచి మండలంలోని లోక్యతండ, కోక్యాతండా, జీళ్ళచెరువు, గంగబండ తండా, గట్టుసింగారం, గోరిలపాడు తండా, నాయకన్ గూడెం, గైగోళ్ళపల్లి, జుజ్జులరావుపేట, గ్రామాల్లో అనారోగ్య కారణాలతో మరణించిన కుటుంబాలకు పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా కింద రూ.10వేల చొప్పున వారి కుటుంబ సభ్యులకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, వద్దయా సెట్ రామ్ నాయక్, కంచర్ల జీవన్ రెడ్డి, లింగారెడ్డి, నెల్లూరి వీరభద్రం, పెంద్ర అంజయ్య, రాములు, వడిత్య లోక్య నాయక్, మాజీ సర్పంచలు శ్యాంసుందర్ రెడ్డి, చాట్ల పరశురాం ,పాండ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కంచర్ల సుధీర్ రెడ్డి, మొక్క ఉపేందర్, అంబాల లింగయ్య, బాసు నాయక్, భీష్మ చారి, లక్ష్మారెడ్డి, కనతాల నాగయ్య, శేఖర్ రెడ్డి ,గోపి తదితరులు పాల్గొనడం జరిగింది.

## స్టేషన్‌కి వచ్చే ప్రజల పట మర్యాదగా ప్రవర్తించాలి



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఇల్లందు డిఎస్పి చంద్రభాను పోలీస్ స్టేషన్ ఆవరణ మొత్తం కలియతిరిగి పరిశీలించారు. వివిధ కేసుల్లో పట్టుబడిన, స్వాధీనం చేసుకున్న, ప్రమాదాల కారణంగా స్టేషన్కు తరలించిన వాహనాలను పరిశీలించి వాటి వివరాలు తెలుసుకున్నారు. రోజువారి కేసులు, వాటి పరిష్కార ప్రగతిని పరిశీలించారు. స్టేషన్కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా వ్యవహరించాలని, వారు ఇచ్చే ఫిర్యాదులను తక్షణమే స్వీకరించి కేసులు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. సమాజంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి తదితర నిషేధిత పదార్థాల వల్ల కలిగే నష్టాలపై గ్రామాల్లో , విద్యాలయాల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. స్టేషన్ ఆవరణలో పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ మరింత పచ్చదనం వెల్లి విరిసేలా కృషి చేయాలని సూచించారు. ఎస్సై అలకుంట రాజేందర్ పాల్గొన్నారు.





# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి
- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- మధిర ఇండోర్ స్టేడియంను సందర్శించి క్రీడాకారులతో ముచ్చటించిన డిప్యూటీ సీఎం, మంత్రులు

**మధిర, మహా:** ప్రభుత్వం క్రీడల అభివృద్ధి కి కల్పిస్తున్న సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని, ఉన్నతంగా ఎదగాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిర నియోజక వర్గం పర్యటనలో భాగంగా రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి మధిర ఇండోర్ స్టేడియం సందర్శించారు. స్టేడియం లో క్రీడాకారులతో ముచ్చటించారు. రోజు క్రీడ సాధన కు వస్తున్నారా ఏమైనా అవసరాలు ఉన్నాయా అంటూ స్టేడియం స్థితిగతుల పై ఆరా తీసారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలను అధిరోహించాలి ఆత్మవిశ్వాసం, ధైర్యం వంటి లక్షణాలు విద్యార్థులలో అలవాడతాయని అన్నారు. ఉత్తమ ప్రతిభ, ప్రభుత్వం ద్వారా క్రీడల్లో రాణించే క్రీడాకారులకు తప్పక ప్రోత్సహం అందించడం జరుగుతుందని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఆనందాన్ని ఇస్తాయని తెలిపారు. క్రీడల వలన గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి కి వెళ్ళవచ్చని సూచించారు. క్రీడలలో ఎంపిక అవడం వలన విద్య, ఉద్యోగ ఉపాధి లో మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయని వివరించారు. యువతకు క్రీడల పట్ల ప్రోత్సాహం ఇచ్చే దిశగా, రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోనే యువతకు అందుబాటులో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తుందని, ఎంతో మంది మట్టిలోని మాణిక్యాలను బయటకు తేవచ్చని ప్రభుత్వం భావిస్తున్నదని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కలిపించాలని సంబంధిత అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. స్టేడియంలో ఫర్నీచర్, విద్యుత్ పరికరాలు, శానిటేషన్ విభాగం, క్రీడలను నిర్వహించేందుకు లైటింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరిచూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# వైభవంగా బోనాల పండుగ

**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం లో బోనాల పండుగ ఆదివారం వైభవంగా నిర్వహించారు . అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకొని 47వ డివిజన్ బొక్కలగడ్డ ప్రాంతం నుండి శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ పూజారి ఉప్పి సాయి ఆధ్వర్యంలో డప్పు వాయిద్యలతో , మేళా తాళాలతో , శివశక్తుల నృత్యాలతో ఊరేగింపుగా వచ్చి ముస్తాఫ్ నగర్ లో ఉన్న ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆలయ ప్రాంతంలో సందడి నెలకొంది .







# బోనమెత్తిన జనం.. ఇంటింటా సందడే

## వైభవంగా ముత్యాలమ్మ పండుగ.. కూసుమంచి మండలం ఘనంగా బోనాల జాతర

శ్రావణమాసం మూడవ ఆదివారం సందర్భంగా కూసుమంచి మండల ప్రజలంతా బోనమెత్తారు. కూసుమంచి, నేలపట్ల, జీళ్ళచెరువు, కొత్తూరు, చేగొమ్మ తదితర గ్రామాల్లో ప్రజలందరు వైభవంగా ముత్యాలమ్మ పండుగ చేశారు. మహిళలందరూ బోనాలతో ఊరేగింపు గా వెళ్ళారు. డీజే పాటలతో డ్యాన్స్ చేస్తూ సందడి చేశారు. మహిళలు, యువత, చిన్నారులు బోనాలను ఎత్తుకుని ప్రదర్శనగా ముత్యాలమ్మ దేవాలయంకు చేరుకుని అమ్మవారికి బోనాలను సమర్పించారు. మొక్కులు చెల్లించుకున్నారు.

**కూసుమంచి, మహా**

### భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ తల్లికి బోనాలు

జీళ్ళచెరువు గ్రామంలో శ్రావణమాసం మూడవ ఆదివారం సందర్భంగా ముత్యాలమ్మ బోనాల జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. పాత, కొత్త ఎస్సీ కాలనీ వాసులంతా భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. డప్పుల దరువుల నడుమ మహిళలు, పిల్లలు బోనం ఎత్తగా, పురుషులంతా ఆటపాటలతో కోలాహలంగా ఊరేగింపుగా అమ్మవారి గుడికి చేరుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, అమ్మవారికి మొక్కులు సమర్పించారు. వర్షాలు సమయానుకూలంగా కురిసి పంటలు బాగా పండాలని, పాడి పశు సంపద వృద్ధి చెందాలని, గ్రామస్తులంతా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉద్యోగులు, మహిళలు, యువకులు, పిల్లలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### నేలపట్లలో ఊరుఊరంతా కదిలింది

మండలంలోని నేలపట్ల గ్రామంలో ఆదివారం బోనాల జాతరను వైభవంగా నిర్వహించారు. మహిళలంతా బోనాలతో గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. వందలాది మంది మహిళలు బోనాలతో ముత్యాలమ్మ దేవాలయంకు చేరుకున్నారు. దీంతో ఊరుఊరంతా సందడి నెలకొంది .



# పేకాట రాయుళ్ళు అరెస్ట్

## 7 ద్విచక్ర వాహనాలు సీజ్




**వైరా మహా:** మండల పరిధిలోనీ సిరిపురం గ్రామం లో ఉన్న గ్రీన్ ఫీల్డ్ హైవే సమీపంలో డంపింగ్ యార్డ్ వద్ద పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి 13 మంది అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు వైరా ఎస్ఐ పుష్పాల రామారావు తెలిపారు. వివరాల్లోకి వెళితే ఆదివారం సాయంత్రం విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు చేయగా సిరిపురం(కేజీ), స్టేజీ పినపాక కు చెందిన 13 మంది పేకాట ఆడుతూ పట్టుపడ్డారని పేర్కొన్నారు. వారిపై కేసు నమోదు చేసి రూ.4250 నగదు, 5 బైక్స్, 2 స్కూటీ లను స్వాధీనం చేసుకున్నామని వివరించారు.పంచనామా నిర్వహించి దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ మండలంలో పేకాట నిర్వహించే స్థావరాల సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. పేకాట స్థావరాల వివరాలు తెలిసినవారు 87126 59148 సెల్ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు.

# ఖమ్మంలో ఎస్సై, గ్రానైట్ వ్యాపారిపై రూ. కోటి పరువు నష్టం దావా

## సివిల్, క్రిమినల్ కేసులు దాఖలు... బాధితుల గౌరవానికి భంగం ఆరోపణ

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం భూవివాదం నుంచి పుట్టుకొచ్చిన 15 ఏళ్ల న్యాయపోరాటం ఇప్పుడు పరువు నష్టం దిశగా మలుపు తిరిగింది. తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన మద్దినేని శ్రావణ్‌కుమార్, ఆయన తండ్రి వెంకటేశ్వర్లును లక్ష్యంగా చేసుకుని తప్పుడు క్రిమినల్ కేసులు పెట్టి, మానసిక–ఆర్థిక ఇబ్బందులకు గురి చేసి, సంఘంలో గౌరవాన్ని దెబ్బతీశారని ఆరోపిస్తూ, మాజీ తిరుమలాయపాలెం ఎస్సై ఓంకార్ యాదవ్, ఖమ్మం నగర గ్రానైట్, మార్బుల్స్ వ్యాపారి ఓం నారాయణ ఖండేల్వాల్లపై రూ. కోటి విలువైన సివిల్ డిఫమేషన్ దావా ఖమ్మం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో దాఖలైంది. అదనంగా, క్రిమినల్ డిఫమేషన్ కేసు ఖమ్మం ప్రిన్సిపల్ జేఎఫ్సీఎం కోర్టులో నమోదు చేశారు. వివరాల ప్రకారం, 2006కు ముందే తిరుమలాయపాలెం రెవెన్యూ పరిధిలోని 2.33 ఎకరాల భూమిని శ్రావణ్‌కుమార్ తాత రంగయ్య గిఫ్ట్ డీడ్ ద్వారా మనవడికి రిజిస్టర్ చేశారు. ఈ భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్ ఇవ్వాలని శ్రావణ్ స్థానిక ఎమ్మార్వోకు దరఖాస్తు చేయగా, ఓం నారాయణ ఖండేల్వాల్, కౌలుదారు కాంపాటి వెంకటేశ్వర్లుతో కుమ్మక్కై, అక్రమంగా పాస్‌బుక్‌ను కౌలుదారు పేరుపై తెచ్చుకున్నారని ఆరోపణ.

### రికార్డు ట్యాంపరింగ్ కేసు - వరుస తీర్పులు

2012లో ఎమ్మార్వో కార్యాలయ రికార్డులు ట్యాంపరింగ్ చేసి పాస్‌బుక్ జారీ చేసిన వ్యవహారంపై ఖండేల్వాల్, వెంకటేశ్వర్లుతో పాటు రెవెన్యూ సిబ్బందిపై క్రిమినల్ కేసు నమోదైంది. అనంతరం ఆర్డీఓ కోర్టు పాస్‌బుక్ రద్దు చేస్తూ తీర్పు చెప్పింది. ఖమ్మం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు కూడా అదే తీర్పుని సమర్థించింది. జిల్లా కోర్టు, హైకోర్టు, సుప్రీం కోర్టు వరుసగా బాధితుల పక్షాన తీర్పు ఇచ్చి, భూమిని శ్రావణ్‌కుమార్ పేరుపై నమోదు చేసి, పాస్‌బుక్ జారీ చేయాలని ఆదేశించాయి.

### ప్రతీకారంగా తప్పుడు కేసులు?

ఈ న్యాయపోరాటం అనంతరం, ఓంకార్ యాదవ్ కుమ్మక్కుతో శ్రావణ్‌కుమార్, ఆయన తండ్రిపై తప్పుడు క్రిమినల్ కేసు నమోదు చేశారని పిటీషనర్లు ఆరోపిస్తున్నారు. ఈ కేసు కారణంగా శ్రావణ్ విదేశీ చదువులు, ప్రైవేటు ఉద్యోగావకాశాలు కోల్పోయారని, దశాబ్దం పైగా మానసిక, ఆర్థిక కష్టాలు ఎదుర్కొన్నారని వాదన. చివరికి, ఆ క్రిమినల్ కేసును కూడా కోర్టు కొట్టివేసింది.

### కోర్టులో పరువు నష్టం దావా

ఈ పరిణామాలపై, తమ గౌరవానికి భంగం కలిగించారని చెబుతూ, రూ. కోటి సివిల్ డిఫమేషన్ దావా, క్రిమినల్ డిఫమేషన్ కేసులు దాఖలు చేశారు. పిటీషనర్ల తరఫున న్యాయవాదులు కిలారు లక్ష్మీ నర్సింహారావు, గొల్లపూడి రామారావు వాదిస్తున్నారు.

# ఖమ్మం 57వ డివిజన్‌లో ముత్యాలమ్మకు బోనాలు



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం నగర 57వ డివిజన్ వడ్డెర కాలనీలో ఆదివారం ముత్యాలమ్మ బోనాల పండుగ భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది. కాలనీవాసులు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని అమ్మవారికి మొక్కలు చెల్లించారు. ఆడబిడ్డలు, అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. కాలనీ పెద్దలు, నిర్వాహకులు సమిష్టిగా పూజా కార్యక్రమాలు జరిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం నగర టీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ పగడాల నాగరాజు భక్తులకు, ప్రాంతవాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో కార్పొరేటర్ కూరాకుల వల్ల, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆగిన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను చేపట్టాలి

**సత్తుపల్లి, మహా:** మండల పరిధిలోని సిద్ధారం గ్రామంలో ఆగిన కమ్యూనిటీ హాళ్లను తిరిగి ప్రారంభించాలని సిపిఐ( ఎం ) జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామం ఎస్టి కాలనీలో నిర్మాణంలో ఆగిన లైబ్రరీ , రీడింగ్ రూమ్ వద్ద సిపిఐ (ఎం) సిద్ధారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో గత ప్రభుత్వం 2023లో లైబ్రరీ మరియు రీడింగ్ రూమ్ ఎస్టి, ఎస్సి కాలనీలలో ఈఊఖీ నిధులతో ఒక్కొక్క హాల్ కు సుమారు 25 లక్షల విలువతో అనుమతించారు.గత ప్రభుత్వంలో వీటి నిర్మాణానికి టెండర్ తగ్గించుకున్న కొంతమంది కాంట్రాక్టర్లు నిర్మాణం పూర్తి చేయకుండానే ఆపివేసినారు. కమ్యూనిటీ హాల్ పూర్తి అయితే నిరుపేద కుటుంబాలు చిన్న చిన్న ఫంక్షన్లు చేసుకోవడానికి,పేద పిల్లలు చదువుకోవడానికి ఉపయోగించుకునేవారు. నిర్మాణ ప్రాంతమంతా పిచ్చి మొక్కలు పెరిగి ఆకతాయిలకు అసాంఘిక కార్యకలాపాలకు ఉపయోగపడుతున్నాయి. పైపులు వర్షాలకు తడిసి శిథిలవస్తుకు చేరుతున్నాయి. ఈ విషయంపై సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో అనేకసార్లు సంబంధిత అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన సమస్యను పరిష్కరించడం లేదన్నారు. ఆదివారం గ్రామస్తులతో నిరసన కార్యక్రమం చేపట్టేమని సమస్యకు పరిష్కారం చూపకపోతే మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఆగిపోయిన కమ్యూనిటీ హాళ్లను సందర్శించి జన సమీకరణ చేసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం )మండల కమిటీ సభ్యులు ఎలగం రాములు, ఎలగం కృష్ణ, రాయిని ఆదినారాయణ, రేగుల గంగులు, రేసు లక్ష్మి, వాసం ఆదినారాయణ, మురళి, తిరుపతమ్మ, మంగమ్మ, జమ్ముల రాఘవులు, చిలక కృష్ణయ్య, తోటకూరి గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.





# మోదీకి ఘన స్వాగతం

**ఖమ్మం, మహా:** ప్రధాని నరేంద్ర మోదీకి, కర్ణాటక–తమిళనాడు బీజేపీ జాతీయ సహ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఆదివారం బెంగళూరులోని హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ విమానాశ్రయం వద్దకు ప్రధాని మోదీ రాగానే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల బీజేపీ ప్రధాన నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భవ్యం గా స్వాగతించారు. ఆపరేషన్ సింధూర్‘ రాజకీయ పరిణామాల తరువాత మోదీ బెంగళూరు మొదటిసారిగా రావడంతో ఘనంగా తిరంగ్ ర్యాలీతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ పొంగులేటి, ప్రధానికి పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయంగా పలకరించారు. మోదీతో పాటు వేదికపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కర్ణాటక ఇన్‌చార్జి రాధామోహన్ దాస్ అగర్వాల్, మాజీ ముఖ్యమంత్రి బి.ఎస్. యడియూరప్ప, కర్ణాటక అసెంబ్లీ ప్రతిపక్ష నేత ఆర్. అశోక్, పలు పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. మోదీ పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, జాతీయ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, పునాదిప్రతిష్టలు నిర్వహించారు.

# సత్తుపల్లిలో అక్రమ ఇసుక రవాణా పట్టివేత

**సత్తుపల్లి, మహా:** సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు పట్టు బిగించారు. ఏపీ నుంచి తెలంగాణకు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను సత్తుపల్లి పోలీసు బృందం స్వాధీనం చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై పి.ప్రదీప్ సిబ్బందితో కలిసి గంగారం గ్రామ పరిసరాల్లో దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో రెండు లారీలు భారీగా ఇసుకతో తరలివస్తుండగా ఆపి తనిఖీ చేయగా, అనుమతిపత్రాలు లేవని నిర్ధారించారు. వెంటనే లారీలను సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి, రవాణాలో పాల్గొన్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. స్థానికంగా అక్రమ ఇసుక రవాణా కొనసాగుతోందని, ఈ తరహా చర్యలు మరింత కఠినతరం చేస్తామని పోలీసులు హెచ్చరించారు.

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే



**జూలూరుపాడు, ఆగస్టు 10, (మహా):** మండల కేంద్రంలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్, వైరా ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు, సీనియర్స్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింహారావు దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, ఎస్సై బాదావత్ రవి, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదనరావు, వేల్పుల నరసింహారావు, కొర్సా రమేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.